నేడు ఖమ్మంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ఖమ్మం, డిసెంబర్ 19: బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఉదయం నగరంలోని మమత హాస్పిటల్లోని పువ్వాడ నివాసం వద్ద ఏర్పాటు చేసినట్లు పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరుకానున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

ఆలయానికి ధ్వజ స్థంభ సేకరణ

కూసుమంచి, డిసెంబర్ 19: మండలంలోని జక్కేపల్లిలోని 300 సంవత్సరాల కిందట స్వయంభూ బాలకోటేశ్వరస్వామి (శివాలయంలో) ఆలయానికి నూతనంగా ధ్వజ స్థంభాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు, గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. మంగళవారం ములుగు అటవీ ప్రాంతంలో ధ్వజాన్ని సేకరించి ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజ స్థంబ సేకరణలో చైర్మన్ అర్వపల్లి నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నలబోలు చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పల్లా మోహన్‌రెడ్డి, గెల్లా రవికుమార్, ఉపేంద్రచారి పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

కుట్టు మిషన్లు అందజేస్తున్న సీఐ,ఎస్సై

కారేపల్లి,డిసెంబర్ 19 : పేరుపల్లి గ్రామంలో మంగళవారం కారేపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఆగ్రామానికి చెందిన ఎన్నారై దుక్కరాజ్‌కుమార్ సహకారంతో కుట్టు శిక్షణ పొందిన ఆరుగురు మహిళలకు సీఐ బి.తిరుపతిరెడ్డి,ఎస్సై పుష్పాల రామారావు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు,గ్రామస్తుడు మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ గుమస్తాల జిల్లా కమిటీ ఎన్నిక

పెనుబల్లి, డిసెంబర్19 : పంచాయతీ గుమస్తాల జిల్లా కమిటీని మంగళవారం పెనుబల్లిలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దాసరి చెన్నారావు, ఉపాధ్యక్షుడిగా ఎం.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కేశవ రంగారావు, కోశాధికారిగా కొప్పుల ఆంజనేయులు, కార్యదర్శిగా డీ.కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా జీ.ప్రసాదరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం.సర్వేశ్వరరావు, జంగం వెంకటేశ్వరరావు, సీ.హెచ్.దుర్గారావు, మాగంటి శేషగిరిరావు, కంచర్ల వెంకటేశ్వరరావు, భూక్యా రాజా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆర్.కే.నాయుడు సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

పెనుబల్లి, డిసెంబర్19 : వీ.ఎం.బంజర గ్రామంలోని అరుణోదయ మెరిట్ స్కూల్‌లో సత్తుపల్లి పట్టణానికి చెందిన దంత వైద్యుడు నూతలకంటి పెద్దిరాజు, ఖమ్మం పట్టణానికి చెందిన విజయలక్ష్మి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ ఎస్.రామకృష్ణ, బీ.శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

'చరిత్ర' గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 19: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర సబ్జెక్టు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జాకీరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు అందజేయాలని, ఈ నెల 21న ఇంటర్వ్యూలు జరుగుతాయని సూచించారు.

యాసంగి సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 19: యాసంగి పంటల సాగు మెళకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన ఫలితాలు సాధించేలా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్ సూచించారు. 2023-24 పంటల పెట్టుబడి, రైతుబీమా, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ఫలితాల కార్డులు అందజేత, పంటల నమోదు తదితర అంశాలపై వ్యవసాయశాఖ అధికారులతో నూతన కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయి మొదలుకొని క్లస్టర్ స్థాయి వరకూ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ పంట సాగు విధానంపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విధివిధానాలను తెలియజేయాలని సూచించారు. పామాయిల్ సాగు లాభసాటి అయినందున దాని సాగు విస్తరణ లక్ష్యాలకు అనుగుణంగా అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో పామాయిల్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. రైతువేదికల్లో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పంటల మెళకవలు, ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో రైతులను చైతన్యవంతులను చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు విజయనిర్మల, సరిత, శ్రీనివాసరెడ్డి, అనిత పాల్గొన్నారు.

క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలి: కేఎంసీ మేయర్

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మం, డిసెంబర్ 19: లోక రక్షకుడైన క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలని మేయర్ నీరజ ఆకాంక్షించారు. ఖమ్మం సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో మంగళవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె మాట్లాడారు. అనంతరం, ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. తరువాత మేయర్ దంపతులు హాస్టల్లోని 25 మంది చిన్నారులకు ఆర్థిక సాయం అందించారు. బిషప్ రెవ డాక్టర్ కే.పద్మారావు, రెవ విజయకుమారి, జీ.ప్రభాకర్‌రావు, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

మధిరరూరల్, డిసెంబర్ 19: మండల పరిధిలోని సిరిపురంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ మేరుగు బెంజిమెన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఎర్రుపాలెం కేజీబీవీలో..

ఎర్రుపాలెం, డిసెంబర్ 19: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కానిస్టేబుల్ ఉపేంద్ర విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. కళాశాల ఎస్ఓ సరిత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కల్లూరులో..

కల్లూరు, డిసెంబర్ 19 : కల్లూరు పట్టణంలోని శాంతినగర్‌లో సెమీక్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్యవైశ్య సంఘం బాధ్యుడు పసుమర్తి చందర్‌రావు హాజరై కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులందరూ క్రీస్తును ఆరాధించి శాంతి మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు, సంఘస్తులు పాల్గొన్నారు.

'పన్నులు, బిల్లులు నూరు శాతం వసూలు చేయాలి'

మాట్లాడుతున్న కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం, డిసెంబర్ 19: ఖమ్మం కార్పొరేషన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఇంటి పన్నులు, పంపు బిల్లులు నూరు శాతం వసూలు చేయాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్‌సురభి బిల్ కలెక్టర్లను ఆదేశించారు. కేఎంసీలోని ఆయన ఛాంబర్‌లో బిల్ కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వారికి రెడ్ నోటీసు జారీ చేయాలని, రెండు రోజుల్లో టార్గెట్‌ను పూర్తి చేసేలా పని చేయాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, ఆర్ఐలు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

రగ్బీ జాతీయస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక

రఘునాథపాలెం, డిసెంబర్ 19: అండర్-14 జాతీయస్థాయి రగ్బీ పోటీలకు రఘునాథపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థిని ఎంపికైంది. ఆ పాఠశాలకు చెందిన వై.ఉషశ్రీ ఈ నెల 21 నుంచి 27 వరకు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఈమె పాల్గొననుంది. తమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయిలో పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఎస్ఓ లత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థినిని అభినందించారు.

ఇండ్ల పన్నులు చెల్లించాలి

కూసుమంచి, డిసెంబర్ 19: గ్రామాల్లో ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో రమాదేవి అన్నారు. మండలంలోని పంచాయతీల్లో ఎంపీవో రామంచదర్‌రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ముమ్మరంగా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. మండలంలోని 41 పంచాయతీల్లో సుమారు రూ.91 లక్షల పన్నులు వసూలు లక్ష్యమని తెలిపారు. మండలం కేంద్రంలో మంగళవారం ఎంపీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, సిబ్బంది మునగంటి సాయి, కొక్కిరేణి రమేశ్, వెంకటనారాయణ, ప్రవీణ్ ఇంటి పన్నులు వసూలు చేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

మధిరరూరల్, డిసెంబర్ 19: మండల పరిధిలోని ఆత్కూరు సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో దాతలు మాటూరుకు చెందిన మేడిచెట్టు వెంకటేశ్వర్లు, సత్యావతి దంపతుల వితరణతో అనాథలు, యాచకులు, భక్తులకు అన్నదానం నిర్వహించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కొణిజర్ల, డిసెంబర్ 19 : మండలంలోని అమ్మపాలెం మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి చదరంగం, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సైదులు తెలిపారు. ఈ నెల 17న మంచిర్యాలలో జరిగిన పోటీల్లో అండర్-14, 17 చదరంగం పోటీల్లో పాఠశాలకు చెందిన షేక్ మొహమ్మద్, జీ.నిషిరాజ్ ఎంపిక అయ్యారన్నారు. ఈ నెల 18వ తేదిన జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో షేక్ ఆదిల్‌సోహెల్, అఫ్రోజ్ అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

నేటి నుంచి ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం

సత్తుపల్లి, డిసెంబర్ 19 : రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బూత్ లెవల్ ఆఫీసర్లకు కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశాల మేరకు జ్యోతి నిలయం పాఠశాలలో మంగళవారం శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. మాస్టర్ ట్రైనీ హరికిరణ్ మాట్లాడుతూ 76 పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలకు ఫారం-6, 7 ఓటర్ల మార్పులు, అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు ప్రక్రియ ఈ నెల 20 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, డీటీలు శివ, సుధీర్, ఆర్ఐలు జానిమియా, నరేశ్, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మట్టాను కలిసిన సింగరేణి అధికారులు

సత్తుపల్లి, రామవరం, డిసెంబర్ 19 : సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు, ఎస్‌వోటు జీఎం జీవీ.కోటిరెడ్డి, జేవీఆర్ ఓసీ పీవో వెంకటాచారి ఎమ్మెల్యే మట్టా రాగమయిని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఎస్టేట్స్ ఆఫీసర్ తారియా తదితరులు పాల్గొన్నారు.

ఓబీ కార్మికుల నిరసన

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 19 : రేజర్ల గ్రామంలో సింగరేణి ఓబీ కాంట్రాక్టు జీకేఆర్‌లో సుమారు 800 మంది కార్మికులు మంగళవారం పనులు నిలిపి జీతాలు ఇవ్వాలని ఆందోళనకు దిగారు. ఈ ఓబీలో జార్ఖండ్, బీహార్, ఒరిస్సా చుట్టుపక్కల గ్రామాల వారితో కలిపి సుమారు 800 మంది పనులు చేస్తున్నారని, వీరికి నెలనెలా జీతాలు ఇవ్వకుండా రెండు నెలలకొకసారి ఇస్తున్నారని, వేతనాలు ఇచ్చే సమయానికే పీఎఫ్ కట్‌చేస్తున్నా కావట్లేదని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హస్టర్ ఇక్బాల్, కృష్ణబాబు, వెంకన్న, రమేశ్, సోనుకుమార్, సునీల్‌కుమార్, సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఖమ్మం, డిసెంబర్ 19: శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గాంధీ నగర్ ప్రాంత ప్రజలు కోరారు. మహాత్ముడి 150వ జయంతి సందర్భంగా గాంధీ పాలరాయి విగ్రహం పునరావిష్కరణలో భాగంగా ఖమ్మం 33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో గతంలో ప్రారంభించిన శిలాఫలకాన్ని కొంతమంది దుండగులు రెండు రోజుల క్రితం ధ్వంసం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ ఖమ్మం గాంధీనగర్‌లో మంగళవారం స్థానికులు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. అనంతరం కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం ఆధ్వర్యంలో త్రీటౌన్ పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గీత వెంకన్న, కమలాకర్, ముత్తబోయిన లక్ష్మీనారాయణ పులిపాటి సంపత్, గుండు లక్ష్మీనారాయణ, జంగిలి రాము, నల్లబెల్లి గౌతమ్, తోట శ్రీనివాస్, అల్లం వీరభద్రం, గుడిసెల ఉపేందర్, దామల్ల రవి, కలకోట భద్రం, బీరెల్లి మహేశ్, చక్రాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలంటూ వీడియోగ్రాఫర్ల నిరసన

ఖమ్మం, డిసెంబర్ 19: అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేయింబవళ్లూ శ్రమించి వీడియోగ్రఫీ చేసిన తమకు బకాయిలను తక్షణమే చెల్లించాలని ఖమ్మం ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేములురి నాగరాజు దేవర కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో వీడియో గ్రాఫర్లంతా కలిసి కలెక్టరేట్ వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు జరిగి ఇరవై రోజులు గడుస్తున్నా ఇంతవరకు అధికారులు తమ బకాయిలు చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. వెంటనే చెల్లించకుంటే కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని అన్నారు. సంఘం బాధ్యులు కమటం రఘు, వీరన్నగౌడ్, బాలాజీనాయక్, రామారావు, స్వామి, రాము, కనకాచారి, శ్రీకాంత్, యాసిన్, జగదీశ్, రామ్మూర్తి పాల్గొన్నారు.

నిమోనియా వ్యాధిపై అవగాహన

తల్లాడ, డిసెంబర్19 : మండలంలోని గ్రామాల్లో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ ఆధ్వర్యంలో పిల్లల్లో వచ్చే నిమోనియా వ్యాధిపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు భాస్కర్, పెద్దపుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, వసంతకుమారి, పల్లెదావాఖానా వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సదస్సు

వేంసూరు, డిసెంబర్19 : స్థానిక వేంసూరు సెక్షన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వేదిక చైర్‌పర్సన్ ఎన్.వీ. వేణుగోపాలాచారికి వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పగుట్ల వెంకటేశ్వరరావు, నాయుడు, మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, రాందాస్, ఏతాలు అంకారావు, సతీశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిక్షా కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 19 : దానవాయిగూడెం ప్రాంతానికి చెందిన మద్దెల ఉపేందర్ రిక్షా తొక్కుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బైపాస్‌రోడ్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మార్కెట్‌లోని రిటైల్ వ్యాపారులు అతడి కుటుంబానికి అండగా నిలిచి తమ దాతృత్వం చాటుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫజల్ ఆధ్వర్యంలో వ్యాపారులు రూ.10 వేలు, యూనియన్ తరఫున మరో రూ.24 వేలు, తోటి రిక్షా కార్మికులు రూ.16 వేలు అందజేశారు.

మాజీఎమ్మెల్యే సంద్ర పరామర్శ


అక్కమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంద్ర

వేంసూరు, డిసెంబర్ 19 : కుంచపర్తి గ్రామానికి చెందిన పులిచర్ల కృష్ణ మాతృమూర్తి అక్కమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పగుట్ల వెంకటేశ్వరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, సూరిబాబు, రావి వెంకటేశ్వరరావు, పుల్లారెడ్డి, రాజా, మోరంపుడి శివ తదితరులు పాల్గొన్నారు.

తేజశ్రీకు నివాళులర్పిస్తున్న సంద్ర

తల్లాడ, డిసెంబర్19 : తెలగవరం గ్రామ సర్పంచ్ తేళ్లూరి కృష్ణయ్య మనువరాలు తేజశ్రీ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు దూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ముప్వా మురళీ, కేతినేని చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా మంథన్‌లో హార్వెస్ట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 19: కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సీఈఆర్‌టీ నిర్వహించిన విద్యార్థి విద్యా మంథన్ సైన్స్ ఆధారిత పరీక్షలో నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి మంగళవారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇటీవల నిర్వహించిన పరీక్షలో తమ పాఠశాల నుంచి 9 మంది ఎంపికయ్యారని అన్నారు. అయితే, తెలంగాణ నుంచి 20 మంది ఎంపిక కాగా ఇందులో 9 మంది తమ విద్యార్థులే ఉండడం గర్వకారణమని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ రవిమారుత్, ఉపాధ్యాయులు అభినందించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

సత్తుపల్లి, డిసెంబర్ 19 : జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని కన్జూమర్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పెరగడంతో వినియోగదారులు ప్రలోభాలకు లోనై మోసపోకుండా వారి హక్కుల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సదస్సులో సారంగపాణి, తెలగొర్ల కృష్ణారావు, జి.వీరన్న, పి.రామచందర్‌రావు, చెన్నారావు, రాంబాబు, వినోద్‌కుమార్, శ్రీనివాస్, శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **దారావత్ పూలమ్మ**, W/o : **రామకోటి**, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 4-60, ఈశ్వరమాధారం బిరాంతండ గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కూసుమంచి రెవిన్యూ మండలము, ఈశ్వరమాధారం రెవిన్యూ గ్రామ పంచాయితీ పరిధిలోని, మంగల్ తండ గ్రామపంచాయితీ పరిధిలోని, మంగల్ తండ గ్రామకంఠము నందు గల ఇ.నెం. 3-94/4, (Assessment No: 686)గా గల గృహము మరియు సంబంధిత ఖాళీ స్థల గా గల విస్తీర్ణం : 424-55 చ॥గ॥ = 354-97 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యం G.I. Sheet Roof House : 320-00 Sq.Fts., **డాక్యుమెంట్ నెం. 5636/2023** గలట్టి స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** జి.మలియ గారి గృహము, **పడమర** : నాయకన్‌గూడెం నుండి నడిగూడెం పోవు రూ & బి. రోడ్డు, **ఉత్తరం** : దారావత్ రామదాసు గారి గృహము, **దక్షిణం** : తేజావత్ సక్రు గారి గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **మాలోతు చంద్రు**, S/o : **మాలోతు బోజ్యా**, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : కూలి, **నివాసం** : బురహాన్‌పురం, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, ఖమ్మం రిజిస్ట్రారుకు చెందిన ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఖమ్మం తాలూకా, ఖమ్మం పట్టణ బురహాన్‌పురం గ్రామ సర్వే నెం. 131లో ప్లాటు నెం. 7/B, విస్తీర్ణం : 148-83 చ॥గ॥ 124-47 చ॥మీటర్లు గల ఏ వార్డునకు చెందనటువంటి **డాక్యుమెంట్ నెం. 170/82** గలట్టి ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** జాన్‌వరా గారి ఇల్లు, **దక్షిణం** : 20 అడుగుల రోడ్డు, **పడమర** : యం.రామచంద్రంగారి స్థలము, **ఉత్తరం** : సురేంద్ర గారి ఇల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **సంద్రపట్ల ఉమ**, W/o : **(లేటు) లక్ష్మీనారాయణ**, తండ్రి : **తేలూరు బుచ్చయ్య**, **వయస్సు** : 51 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 1-86/18, అందనాలపాడు, మన్నెగూడెం, దోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామ పంచాయితి పరిధిలో, రఘునాథపాలెం రెవిన్యూ గ్రామ సర్వ